# కేరళం రాజకీయ మార్పు



▶▶| ఢిల్లీ లో సునామీలా మారతాయి

▶▶| సీఎం రేవంత్‌రెడ్డి

**టి మీడియా, సెప్టెంబర్ 25, తిరువనంతపురం :**
కేరళంలో వీచే రాజకీయ మార్పు గాలులు దిల్లీలో సునామీలా మారతాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి అన్నారు. సాధారణంగా రుతుపవనాలు కేరళలో ప్రారంభమై అనంతరం కర్ణాటక, తెలంగాణ, యూపీ, బెంగాల్?కు విస్తరిస్తాయని, రాజకీయాల్లోనూ అదే జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేరళలో కాంగ్రెస్? ప్రభుత్వం కొలువు దీరినప్పుడల్లా, అనంతరం జరిగిన లోక్?సభ ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని చరిత్ర చెబుతోందని రేవంత్?రెడ్డి అన్నారు.ఆర్యదాన్ మొహమ్మద్ ఫౌండేషన్? ఆధ్వర్యంలో విశిష్ట ప్రజాసేవకు అందించే బెస్ట్ పబ్లిక్ సర్వెంట్ అవార్డును ఏసీసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ చేతుల మీదుగా సీఎం రేవంత్‌రెడ్డి అందుకున్నారు.


Digital, tmedia.net.in

# టీ-మీడియా

tmedia.net.in | సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక :336
పేజీలు : 5

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

శనివారం 26/09/2026 టీమీడియా మెయిన్ ఎడిషన్ ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ


# కేసీఆర్ భూములపై విచారణకు కమిటీ

## 16 అంశాలతో జాబితా





**టి మీడియా, సెప్టెంబర్ 25, హైదరాబాద్ బ్యూరో:**
భూ అక్రమాలు, ఆక్రమణల గుట్టు విప్పేందుకు శాసనసభ సమావేశాల్లో సీఎం రేవంత్?రెడ్డి ప్రకటించిన మేరకు ప్రభుత్వం ఓ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. దీనికోసం ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం 16 అంశాలపై విచారణ చేయాలని నిర్ణయించింది. మాజీ సీఎం కేసీఆర్?, మాజీ మంత్రులు, కేటీఆర్?, హరీశ్?రావులతోపాటు వారి కుటుంబసభ్యులు, ఇంకొందరు బీఆర్?ఎస్? నేతలకు సంబంధించి ఆయా గ్రామాల్లోని భూముల వివరాలను విచారణ అంశాల్లో చేర్చింది. వీరి ఆధీనంలోని భూముల్లో ప్రభుత్వ భూములు ఏ మేరకు ఉన్నాయి. వీటితో పాటు ఎసైన్డ్?, ఇతర భూముల అక్రమణలు, కొనుగోళ్లు జరిగాయన్న ఆరోపణల నిగ్గు తేల్చాలని విచారణ కమిటీకి నిర్దేశిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్?జాజు ఉత్తర్వులు జారీచేశారు.

**విచారణ అంశాలు ఇవే**

మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్?రావు, ఆయన కుటుంబ సభ్యులు, భాగస్వాములకు సంబంధించి సిద్దిపేట జిల్లా మర్కూక్? మండలంలోని ఎర్రవల్లి, మర్కూక్?, శివారు వెంకటాపూర్?లోని భూములు.మాజీ మంత్రి హరీశ్?రావు, అతని కుటుంబ సభ్యులు, ఇతర భాగస్వాములకు సంబంధించి సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం రామంచ గ్రామంలోని రంగనాయకసాగర్? జలాశయానికి సంబంధించిన భూములు, ఇతర అంశాలు, రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం అజీజ్?నగర్? గ్రామ పరిధిలోని భూములు.ఎం.హనుమంతరావు, 271 సర్వే నంబరులో కొనుగోలు చేసిన ఎసైన్డ్? భూములు – సిద్దిపేట జిల్లా, కొండపాక మండలం వెలికట్ట గ్రామం.మల్లన్నసాగర్? నిర్మాణంలో భాగంగా సిద్దిపేట జిల్లాలో చేపట్టిన భూ సేకరణలో ఆరోపణలపై మాజీ ఎమ్మెల్యే ఎస్.రామలింగారెడ్డి ఇచ్చిన పిర్యాదుతో విచారించనున్నారు. తొగుట మండలంలోని పల్లెపహాడ్?, తుక్కాపూర్?, ఏటిగడ్డ కిష్టాపూర్?, రాంపూర్? భూ సేకరణ జరిగిన ప్రాంతాల్లో విచారణ.మాజీ మంత్రి కేటీఆర్?, అతని కుటుంబసభ్యులు, భాగస్వాములు, శతభిష అగ్రో, ఇతర సంస్థలు, ఆయన వ్యక్తిగతంగా కొనుగోలు చేసిన రంగారెడ్డి జిల్లా శంకర్?పల్లి మండలం, జన్వాడ ప్రాంతాల్లో భూములు.మాజీ మంత్రి జి. జగదీశ్వర్?రెడ్డి, కుటుంబసభ్యులు, భాగస్వాములు – రంగారెడ్డి జిల్లా షాబాద్? మండలం మద్దూరు.మాజీ ఎమ్మెల్యే పీ.రోహిత్?రెడ్డి, ఎసైన్డ్? భూముల కొనుగోళ్లు, అక్రమణలు – రంగారెడ్డి జిల్లా, మొయినాబాద్? మండలం, అజీజ్?నగర్? గ్రామం.మాజీ మంత్రి గంగుల కమలాకర్ – ఇతరలు, ప్రభుత్వ భూముల అక్రమ కొనుగోలు, ఆక్రమణలకు సంబంధించినఆరోపణలురంగారెడ్డి జిల్లా, శంషాబాద్? మండలం బహదూర్?గూడ. ఇదే జిల్లా గండిపేట మండలం వట్టినాగుల పల్లిలోని శంకర హిల్స్?లో అక్రమ కొనుగోళ్ల ఆరోపణలపైనా.
ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్?రెడ్డి, ఇతరులకు సంబంధించి భూదాన్? భూములు అక్రమ కొనుగోళ్ల ఆరోపణలు – రంగారెడ్డి జిల్లా, గండిపేట మండలం, (మిగతా 2లో)

# రష్యా ఎన్నికల్లో పుతిన్ రికార్డు విక్టరీ

## 450 స్థానాలకుగాను 349 స్థానాలు కైవసం



**టి మీడియా, సెప్టెంబర్ 25, ఢిల్లీ బ్యూరో :**
రష్యా పార్లమెంటరీ ఎన్నికల తుది ఫలితాలు వెలువడ్డాయి. ఊహించినట్లుగానే ఈ ఎన్నికల్లో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు చెందిన 'యునైటెడ్ రష్యా' పార్టీ ఏకపక్ష విజయం సాధించింది. ఉక్రెయిన్‌పై యుద్ధం ప్రారంభించిన తర్వాత జరిగిన తొలి ఎన్నికలు కావడంతో వీటిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఎన్నికల సమయంలో ఉక్రెయిన్ భారీ స్థాయిలో డ్రోన్ దాడులకు పాల్పడినా పోలింగ్ మాత్రం రికార్డు స్థాయిలో నమోదైంది.

**450 స్థానాలకు గాను 349 స్థానాలు కైవసం**

రష్యా దిగువ సభ 'స్టేట్ డూమా' ఎన్నికల్లో క్రెమ్లిన్ ఆధిపత్యం మరోసారి నిరూపితమైంది. మూడు రోజుల పాటు జరిగిన ఈ ఎన్నికల తుది ఫలితాలను కేంద్ర ఎన్నికల సంఘం శుక్రవారం విడుదల చేసింది. మొత్తం 450 స్థానాలకు గాను పుతిన్ నేతృత్వంలోని 'యునైటెడ్ రష్యా' పార్టీ ఏకంగా 349 స్థానాలను కైవసం చేసుకుని మూడొంతుల మెజారిటీ సాధించింది. ఆ పార్టీకి రికార్డు స్థాయిలో 58 శాతం ఓట్లు పోలయ్యాయి. మొత్తం 11 కోట్లకుపైగా ఓటర్లలో దాదాపు 60 శాతం మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గత పదేళ్లలో రష్యా పార్లమెంటరీ ఎన్నికల్లో ఇంత భారీ పోలింగ్ నమోదు కావడం ఇదే తొలిసారి. పోలింగ్ శాతాన్ని పెంచేందుకు మూడు రోజుల పాటు ఆఫ్‌లైన్‌తో పాటు పలు ప్రాంతాల్లో ఆన్‌లైన్ ఓటింగ్‌కు కూడా అవకాశం కల్పించారు.ఈ ఎన్నికల్లో బలమైన ప్రతిపక్షం లేకుండా పుతిన్ ప్రభుత్వం ముందుగానే జాగ్రత్త పడింది. యుద్ధాన్ని బహిరంగంగా విమర్శించిన ఏకైక లిబరల్ పార్టీ 'యాబ్లోకో'ను సుప్రీంకోర్టు గత నెలలోనే ఎన్నికల బరిలో లేకుండా చేసింది. ప్రభుత్వానికి మద్దతు పలికే 'సిస్టమిక్ అపోజిషన్'కు చెందిన పలు చిన్న పార్టీలు 97 స్థానాలు గెలుచుకోగా, మిగిలిన నాలుగు స్థానాల్లో స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించారు. 2022లో ఉక్రెయిన్‌పై రష్యా పూర్తిస్థాయి యుద్ధం ప్రకటించిన తర్వాత జరిగిన తొలి ఎన్నికలు ఇవే కావడం గమనార్హం. మాస్కో ఆక్రమించుకున్న నాలుగు ఉక్రెయిన్ ప్రాంతాలతో పాటు 2014లో విలీనం చేసుకున్న క్రిమియాలోనూ రష్యా పోలింగ్ నిర్వహించింది. దీన్ని ఉక్రెయిన్ (మిగతా 2లో)

# మహిళతో ప్రధాని మోదీ మార్ఫ్‌డ్ ఫొటో..



▶▶| సీజేపీకి ఢిల్లీ హైకోర్టు నోటీసులు

**టి మీడియా, సెప్టెంబర్ 25, ఢిల్లీ బ్యూరో :**
ఒక మహిళతో ప్రధాని మోదీ ఉన్న ఏఐ మార్ఫ్‌డ్ ఫొటోను సీజేపీ నేతలు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దీంతో బాధిత మహిళ ఏకంగా ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. దీనిపై స్పందించిన న్యాయస్థానం ఈ పోస్టును తొలగించాల్సిందిగా మెటా సంస్థను ఆదేశించింది. అలాగే, సీజేపీ సహా ఆ సంస్థ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే, కీలక నేతలు అశుతోష్ రాంకా, రత్నా సింగ్‌కు కోర్టు నోటీసులు జారీ చేసింది. ప్రధాని మోదీ ఒక మహిళతో ఉన్నట్లుగా మార్ఫింగ్ చేసిన ఫొటోను ఇటీవల సీజేపీ నేతలు సోషల్ మీడియాలో సర్క్యులేట్ చేశారు.దీంతో ఈ అంశంపై బాధిత మహిళ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరింది. జస్టిస్ గిరీష్ కత్పాలియా ఆధ్వర్యంలోని బెంచ్ దీనిపై విచారణ జరిపింది. ఈ అంశం ఒక అసాధారణ పరిస్థితికి సంబంధించిందన్నారు. (మిగతా 2లో)

# నిర్ణయాలు రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించాలి

▶▶| సీఈసీకి వ్యతిరేకంగా సుప్రీంలో పిటిషన్?




**టి మీడియా, సెప్టెంబర్ 25, ఢిల్లీ బ్యూరో :**
సర్ వివాదం వేళ ప్రధాన ఎన్నికల కమిషనర్ ( జ్ఞానేష్ కుమార్?కు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ విషయంలో నిబంధనలు ఉల్లంఘించారని ఆయనపై క్రిమినల్ విచారణ కోరుతూ న్యాయవాది శైలేంద్ర మణి త్రిపాఠి పిటిషన్ దాఖలు చేశారు. (మిగతా 2లో)

# విద్యార్థుల ఫీజులు ఖాతాల్లో వేస్తున్నారా..?

▶▶|కళాశాలల్లో విజిలెన్స్ అధికారుల తనిఖీలు

**టి మీడియా, సెప్టెంబర్ 25, హైదరాబాద్ బ్యూరో:**
జేఎన్?టీయూ, ఓయూ పరిధుల్లోని అనుబంధ ఇంజినీరింగ్? కళాశాలల్లో విద్యా ప్రమాణాల తీరు ఫీజు రీయింబర్స్?మెంట్? అంశాలపై విజిలెన్స్? అధికారులు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ప్రతి కళాశాల విస్తీర్ణం, తరగతి గదుల పొడవు, వెడల్పులను లెక్కపెడుతున్నారు. బోధనా ప్రమాణాల తీరును బేరీజు వేసేందుకు జేఎన్?టీయూలోని ఆచార్యుల సహకారం తీసుకుంటున్నారు. వారిని వెంటబెట్టుకుని తీసుకెళ్తున్నారు. (మిగతా 2లో)



# కేసీఆర్ భూములపై విచారణకు కమిటీ

(మొదటి పేజీ తరువాయి)

వట్టినాగులపల్లి.రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం తిమ్మాపూర్?లో జరిగిన భూదాన్? భూముల కొనుగోళ్లు.

మాజీ ఎమ్మెల్సీ ఎల్విన్? స్టీఫెన్?సన్?, లీజు భూముల క్రమబద్ధీకరణ – హైదరాబాద్? జిల్లా సికింద్రాబాద్? మండలం జీరా భూములు.

ధరణి పోర్టల్? మాద్యూళ్ల దుర్వినియోగంపై రాజ్? హైటెక్? ఫామ్స్? ప్రైవేట్? లిమిటెడ్?, రాజ్? పౌల్ట్రీ,ప్లాంటేషన్?, అగ్రికల్చర్? ఫామ్స్?, మనవిహా బ్రీడర్స్? ఎల్?ఎల్?పీ. (ఎం.హనుమంతరావు, ఎం.సుమన్?, టీ.మహేశ్?రావు, భాగస్వాములు) – మహబూబ్?నగర్ జిల్లా బాలానగర్? మండలం గండీడ్?.ప్రభుత్వ భూములు, ఎసైన్డ్? భూముల కొనుగోళ్లు తదితర అంశాలకు సంబంధించి రాజన్న సిరిసిల్ల జిల్లాలోని తంగళ్లపల్లి, సిరిసిల్ల తదితర మండలాల్లోని సర్దార్?పూర్, లక్షీపూర్?, తంగళ్లపల్లి గ్రామాల్లో విచారణ నిర్వహించనున్నారు.

మధ్య మానేరు జలాశయం ఆర్? ఆండ్? ఆర్? ప్యాకేజీలో అక్రమంగా పరిహారం పొందారన్న ఆరోపణలపై జోగినపల్లి రవీందర్?రావు. జె, సౌమ్యలకు సంబంధించి – రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి, ఇతర మండలాలు, జలాశయం భూ సేకరణ చేపట్టిన మన్వాడ తదితర గ్రామాల్లో విచారణ చేయనున్నారు.

# రష్యా ఎన్నికల్లో పుతిన్ రికార్డు విక్టరీ

(మొదటి పేజీ తరువాయి)

తీవ్రంగా ఖండించింది. అయినప్పటికీ ఈ ఘనవిజయం తమ విధానాలకు ప్రజల మద్దతుకు నిదర్శనమని అధ్యక్షుడు పుతిన్ ప్రకటించారు.

**డ్రోన్ దాడుల కారణంగా ముగ్గురు మృతి**

మరోవైపు ఈ ఎన్నికలకు ఆటంకం కలిగించేందుకు ఉక్రెయిన్ తీవ్రంగా ప్రయత్నించింది. పోలింగ్ సమయంలో రష్యాపై భీకర డ్రోన్ దాడులకు పాల్పడింది. ఆదివారం రాత్రి ఏకంగా 1,110 డ్రోన్లను రష్యా సైన్యం కూల్చివేసింది. రాజధాని మాస్కోపై ఏకంగా 450 డ్రోన్లతో దాడి చేయగా వాటిని గాల్లోనే అడ్డుకున్నట్లు మాస్కో మేయర్ తెలిపారు. మాస్కోపై ఇదే అతిపెద్ద దాడి అని ఆయన పేర్కొన్నారు. డ్రోన్ దాడుల కారణంగా ఒక చమురు శుద్ధి కర్మాగారంతో పాటు ఒక నివాస భవనం దెబ్బతింది. మాస్కో పరిధిలో ముగ్గురు పౌరులు మరణించగా, 38 మంది గాయపడ్డారు. ఉక్రెయిన్ కాల్పుల కారణంగా ఆరుగురు పోలింగ్ సిబ్బంది మృతి చెందారని, 75 పోలింగ్ కేంద్రాలు ధ్వంసమయ్యాయని రష్యా ఎన్నికల సంఘం వెల్లడించింది.ఇదిలా ఉండగా, ఈ ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా జరగలేదని పశ్చిమ దేశాలు విమర్శిస్తున్నాయి. ఎన్నికల ప్రక్రియను పూర్తిగా నియంత్రించారని, పుతిన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బలమైన ప్రతిపక్షాలు పోటీలో లేకుండా చేశారని ఆరోపిస్తున్నాయి. ముఖ్యంగా యుద్ధానికి వ్యతిరేకంగా 'శాంతి, స్వేచ్ఛ' అనే నినాదంతో పోటీలోకి దిగాలని భావించిన లిబరల్ పార్టీ 'యూబ్లోకో'ను కావాలనే పోటీ నుంచి తప్పించినట్లు దుయ్యబట్టాయి. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిందన్న సాకుతో రష్యా సుప్రీం కోర్టుతో ఎన్నికల్లో పోటీ చేయకుండా ఆ పార్టీని నిషేధించేలా చేశాయని మండిపడ్డాయి.

# మహిళతో ప్రధాని మోదీ మార్ఫ్‌డ్ ఫొటో..

(మొదటి పేజీ తరువాయి)

ఎందుకంటే.. ఒక సాధారణ మహిళతోపాటు, దేశ ప్రధాని ఉన్న ఫొటోకు సంబంధించిన అంశమని కోర్టు వ్యాఖ్యానించింది. ఢిల్లీ పోలీసులు ఈ విషయంలో సున్నితంగా వ్యవహరించకపోతే.. కోర్టు సున్నితంగా స్పందిస్తుందని తెలిపింది. ఈ అంశంలో సీజేపీ నేతలకు నోటీసులు జారీ చేసిన కోర్టు.. ఫొటోలు, దీనికి సంబంధించి అన్ని పోస్టులు తొలగించాలని సోషల్ మీడియా సంస్థ మెటాను ఆదేశించింది.అలాగే, అన్ని వెబ్‌సైట్లలోంచి కూడా ఆ ఫొటోను తొలగించాలని సూచించింది. ఇందుకోసం ఒక్క రోజు గడువిచ్చింది. ఈ అంశంలో ఇప్పటికే ఢిల్లీ పోలీసులు సైబర్ పోలీస్ స్టేషన్‌లో ఐటీ యాక్ట్, బీఎన్ఎస్ సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఢిల్లీ పోలీసులకు కూడా కోర్టు నోటీసులు జారీ చేసింది. బాధిత మహిళకు రక్షణ కల్పించాలని కూడా ఢిల్లీ పోలీసులను కోర్టు ఆదేశించింది.

# విద్యార్థుల ఫీజులు ఖాతాల్లో వేస్తున్నారా..?

(మొదటి పేజీ తరువాయి)

ఆ రెండూ విశ్వవిద్యాలయాలే కాకుండా హైదరాబాద్?తో పాటు రంగారెడ్డి, మేడ్చల్? జిల్లాల్లోని ప్రైవేటు ఇంజినీరింగ్? కళాశాలలకు అధికారులు వెళ్లి ఎంపిక చేసుకున్న అంశాలపై యాజమాన్య ప్రతినిధులను లిఖితపూర్వక వివరాలను కోరుతున్నారు. విద్యార్థులు, ప్రొఫెసర్ల నిష్పత్తికి అనుగుణంగా అసిస్టెంట్? ప్రొపెసర్లు ఉన్నారా? లేదా? అన్న అంశాన్ని ప్రత్యేకంగా పరిశీలిస్తున్నారు. జేఎన్?టీయూ, ఉస్మానియా వర్సిటీల అనుబంధ గుర్తింపు అఖిల భారత సాంకేతిక విద్యామండలి అనుమతులతో ప్రవేశపెట్టిన కోర్సుల వివరాలను తీసుకుంటున్నారు. వీరి తనిఖీల్లో రంగారెడ్డి జిల్లాలో 12, మేడ్చల్? జిల్లాలో 9 ప్రైవేటు ఇంజినీరింగ్? కళాశాలల్లో లోపాలున్నాయని అధికారులు ప్రాథమిక సమాచారాన్ని సేకరించారు.

**ఫీజు ఖాతాల్లో జమ చేస్తున్నారా? లేదా?**

ఫీజు రీయింబర్స్?మెంట్?కు అర్హులైన విద్యార్థుల వివరాలను విజిలెన్స్? అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు ఇంజినీరింగ్? కళాశాలలకు హాజరవుతున్న వివరాల రికార్డులను వారు తీసుకున్నారు. 3 ఏళ్ల క్రితం నుంచి ఇప్పటి వరకూ బీటెక్? పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఫీజు రీయింబర్స్?మెంట్? డబ్బు వారి అకౌంట్లో జమచేస్తున్నారా? లేదా? అన్న అంశాలను పరిశీలిస్తున్నారు. ఎందుకంటే ఇంజినీరింగ్? పూర్తిచేసిన విద్యార్థులకు కొన్ని కళాశాలల యాజమాన్యాలు ఫీజు రీయింబర్స్?మెంట్? బకాయిలను వారి నుంచి వసూలు చేసుకుని సర్టిఫికెట్లు ఇచ్చారు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్?మెంట్? డబ్బులు విడుదల చేశాక వాటిని విద్యార్థుల అకౌంట్లో జమచేయాలి.

**కళాశాలల నిర్మాణాలపై ఆరా**

అనుబంధ గుర్తింపు ఏఐసీటీఈ అనుమతులు పొందిన ఇంజినీరింగ్? కళాశాలల్లో ప్రమాణాలకు అనుగుణంగా తరగతి గదుల నిర్మాణాలను, ప్రయోగశాలల్లో ల్యాబ్? ఎక్విప్?మెంట్లను విజిలెన్స్? అధికారులు పరిశీలిస్తున్నారు. తరగతి గదుల చుట్టుకొలతలు, విస్తీర్ణం సక్రమంగా ఉందా? లేదా? అని తెలుసుకునేందుకు టేప్?లతో లెక్కలు తీసుకుంటున్నారు. గ్రంథాలయంలో పుస్తకాలు, కంప్యూటర్? ల్యాబ్?లో కంప్యూటర్లు, క్రీడా మైదానం, పరికరాల వివరాలను లిఖితపూర్వకంగా తీసుకుంటున్నారు. రంగారెడ్డి జిల్లాల్లోని 2 ఇంజినీరింగ్? కళాశాల్లో సివిల్? ఇంజినీరింగ్? తరగతి గదులు ఇరుకుగా ఉన్నాయని అధికారులు గుర్తించారు. ఒక విడత తనిఖీలు పూర్తియ్యాక ప్రభుత్వానికి నివేదికలు అందించనున్నారు.ఇటీవల రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలోని పలు విద్యాసంస్థల్లో విజిలెన్స్? అండ్? ఎన్?ఫోర్స్?మెంట్? అధికారులు నిర్వహించారు. ఇబ్రహీంపట్నంలోని గురునానక్? యూనివర్సిటీలో సెప్టెంబర్? 19న అధికారులు తనిఖీలు జరిపారు. ఈ తనిఖీల్లో విద్యార్థుల వాస్తవ సంఖ్య, కళాశాల రికార్డులు, ప్రవేశాల వివరాలు, స్కాలర్?పిష్?లకు సంబంధించిన డేటా తదితర అంశాలను అధికారులు పరిశీలించినట్లు సమాచారం.

# నిర్ణయాలు రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఇద్దరు ఎన్నికల కమిషనర్ల ఆమోదం లేకుండా జ్ఞానేశ్ కుమార్ తీసుకున్న నిర్ణయాలు, జారీ చేసిన మార్గదర్శకాలు, చేపట్టిన సాఫ్ట్‌వేర్ మార్పులన్నీ రాజ్యాంగ విరుద్ధమైనవిగా ప్రకటించాలని పిటిషనర్ సుప్రీంకోర్టును కోరారు. సర్‌కు సంబంధించిన నిర్ణయాలు చట్టవిరుద్ధమని ప్రకటిస్తూ 'ఫామ్–6'ను పునరుద్ధరించాలని అభ్యర్థించారు. సర్ ప్రక్రియ సమయంలో దేశవ్యాప్తంగా 13 కోట్ల మంది పేర్లను ఎన్నికల జాబితా నుంచి తొలగించారన్న ఆరోపణలున్నాయని, వాటిపై సిట్‌తో దర్యాప్తు జరిపేలా ఆదేశాలివ్వాలని పిటిషనర్ విజ్ఞప్తి చేశారు.ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం విధుల నిర్వహణలో నిబంధనలు ఉల్లంఘించినందుకు గానూ జ్ఞానేశ్ కుమార్‌తో పాటు, డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ మనీశ్ గార్గ్, ఈసీ ఐటీ హెడ్ సీమా ఖన్నాపై క్రిమినల్ విచారణ జరపాలని పిటిషన్?లో పేర్కొన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల చట్టం– 2023లోని నిబంధనలను ముఖ్యంగా సెక్షన్ 18ను ఆధారంగా పిటిషన్ దాఖలు చేశారు. ఈ సెక్షన్ ప్రకారం ఎన్నికల కమిషన్ ద్వారా నిర్ణయాలు తీసుకునే అధికారం ఉందని, ఒకవేళ అభిప్రాయ భేదం ఉన్నప్పుడు మెజారిటీ అభిప్రాయానికే ప్రాధాన్యం ఉంటుందని పేర్కొంటుంది.

# ఆలయానికి రూ. 50,516 విరాళం

**⏭| దాతృత్వం చాటుకున్నం గడ్డం సుధాకర్ గౌడ్**



**టీ మీడియా, సెప్టెంబర్ 25 ,ముదిగొండ :**
గ్రామంలో అత్యంత వైభవంగా నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ఎల్లమ్మ తల్లి దేవాలయ నిర్మాణ పనులకు గ్రామ ప్రముఖులు గడ్డం సుధాకర్ (సుధీర్) గౌడ్ – శారద దంపతులు రూ. 50,516/– (యాభై వేల ఐదు వందల పదహారు రూపాయలు) ఆర్థిక సహాయాన్ని విరాళంగా అందజేశారు.ఈ విరాళం నగదును వారి కుమారుడు గడ్డం అశోక్ – కోడలు ప్రవల్లిక, మనుమరాలు పుట్టిన రోజు సందర్భంగా జ్ఞాన చైత్రికల చేతుల మీదుగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు బాధ్యతగా ఇంత పెద్ద మొత్తంలో విరాళం ప్రకటించడం అభినందనీయమని గ్రామ గౌడ కులస్తులు కొనియాడారు.దేవాలయ నిర్మాణానికి ఉదారంగా సహకరించిన గడ్డం సుధాకర్ గౌడ్ కుటుంబ సభ్యులకు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అమ్మవారి కృపాకటాక్షాలతో వారి కుటుంబం ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు.

# సమాజ సేవలో మేము సైతం..

**⏭| నిమజ్జన విధుల్లో ట్రాన్స్‌జెండర్లు**



**టీ మీడియా, సెప్టెంబర్ 26 ,జగిత్యాల :**
జిల్లాలో వినాయక నిమజ్జన వేడుకలు ఘనంగా జరిగాయి. నిమజ్జనాల నేపథ్యంలో నగరంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేశారు. అయితే ఈ సారి కూడా గతేడాది మాదిరి వినాయక నిమజ్జన వేడుకల బందోబస్తులో ట్రాన్స్ జెండర్లను భాగస్వాములుగా చేశారు పోలీసులు. ఈ సారి ఏకంగా 17 మంది ట్రాన్స్‌జెండర్లు నిమజ్జన వేడుకల బందోబస్తు విధుల్లో పాల్గొని అందరికీ ఆదర్శంగా నిలిచారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ నిమజ్జన కేంద్రాలకు భక్తులు భారీ సంఖ్యలో గణనాథులు తరలిరావడంతో ట్రాన్స్‌జెండర్ సిబ్బంది పోలీసులతో కలిసి చురుగ్గా విధులు నిర్వర్తించారు. జనసమూహాలను నియంత్రించడంతో పాటు, ట్రాఫిక్‌ను అదుపు చేయడం, అలాగే శాంతిభద్రతల పరిరక్షణలో వారు పోలీసులకు సహాయం అందించారు.గతేడాది కూడా నిమజ్జన వేడుకల బందోబస్తు విధుల్లో పాల్గొన్న ట్రాన్స్‌జెండర్లు అంకితభావంతో, క్రమశిక్షణతో తమ బాధ్యతలను నిర్వర్తించినట్టు పోలీసులు తెలిపారు. వారు అందించిన సేవలు వేడుకల్లో ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటుచేసుకోకుండా చూడడంతో ఎంతో సహాయపడ్డాయని తెలిపారు. వారి సేవకు గాను వారికి అనేక ప్రసంశలు కూడా దక్కాయని తెలిపారు.ఇదిలా ఉండగా తమపై పూర్తి నమ్మకం ఉంచి, భద్రతా ఏర్పాట్లలో పాల్గొనే అవకాశం కల్పించిన ట్రాన్స్‌జెండర్ సిబ్బంది సైతం జగిత్యాల జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు. పోలీస్ శాఖ తమకు అప్పగించిన గౌరవం, బాధ్యత తమలో ఎంతగానో ఆత్మవిశ్వాసాన్ని పెంచాయని హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాల్లో మరింత నిబద్ధతతో సేవలందించేందుకు తాము సిద్దంగా ఉన్నట్టు వారు తెలిపారు.

# ఎస్‌డబ్ల్యూఎఫ్‌ల కూటమి గెలుపు

- కార్మికుల భవిష్యత్తుకు మలుపు
- కేఎస్ రెడ్డి, లింగమూర్తి, సుధాకర్, కృష్ణల పిలుపు




**టీ మీడియా, సెప్టెంబర్ 26 ,ఖమ్మం:**
ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేయడం, కార్మిక సమస్యల పరిష్కారం పట్ల సమగ్ర అవగాహన, పోరాట పటిమ కలిగిన తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ (టిడబ్ల్యూయు), స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యూఎఫ్) ఐక్య కూటమి ఆర్టీసీ గుర్తింపు ఎన్నికల్లో గెలవడం ద్వారా కార్మికుల సమస్యల పరిష్కారానికి భరోసా కల్పిస్తుందని తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్, స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు గడ్డం లింగమూర్తి, కేఎస్ రెడ్డి తెలిపారు.శుక్రవారం మధ్యాహ్నం ఖమ్మంలోని సుందరయ్య భవన్‌లో జున్ను రవి, గుండు మాధవరావుల అధ్యక్షతన తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్, స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఐక్య కూటమి రీజినల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కేఎస్ రెడ్డి, గడ్డం లింగమూర్తి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కేఎస్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ గుర్తింపు ఎన్నికల్లో టిడబ్ల్యూయు, ఎస్‌డబ్ల్యూఎఫ్ ఐక్య కూటమి గెలుపు ఖాయమైందన్నారు. ఖమ్మం రీజియన్ నుంచి అత్యధిక ఓట్ల మెజార్టీని రాష్ట్ర గెలుపుకు బహుమతిగా అందించాలని కోరారు. .ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి మాట్లాడుతూ ఐక్య కూటమి గెలిచిన అనంతరం కూడా కార్మికవర్గ దృక్పథంతో కార్మికులకు అండగా నిలుస్తుందని తెలిపారు. ఆర్టీసీలో ఐక్య ఉద్యమాలకు, ఐక్యతకు ఎస్‌డబ్ల్యూఎఫ్ బ్రాండ్‌గా నిలిచిందన్నారు. నీతి, నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా అశ్వద్ధామ రెడ్డి నిలిచారని పేర్కొన్నారు.తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ ఖమ్మం రీజినల్ కార్యదర్శి అర్విినేని కృష్ణ, స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఖమ్మం రీజినల్ కార్యదర్శి పిట్టల సుధాకర్ మాట్లాడుతూ కార్మికవర్గ దృక్పథం, సమస్యల పరిష్కారంపై అవగాహన, దమ్మున్న నాయకత్వం, పోరాట పటిమ కలిగిన రెండు సంఘాల ఐక్య కూటమి గెలుపు ఆర్టీసీలో చారిత్రక మలుపు కానుందని అన్నారు.గుర్తింపు ఎన్నికల్లో కలిసి పనిచేసేందుకు రీజినల్ స్థాయి ఎన్నికల సమన్వయ కమిటీ, ఎన్నికల కమిటీలను కృష్ణ, సుధాకర్ ప్రతిపాదించగా, సమావేశం వాటిని ఏకగ్రీవంగా ఆమోదించింది.ఐక్య కూటమి ఎన్నికల బహిరంగ సభను సెప్టెంబర్ 29న ఖమ్మంలో నిర్వహించనున్నట్లు నాయకులు తెలిపారు. ఈ బహిరంగ సభకు రెండు సంఘాల ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర నాయకులు హాజరుకానున్నారని పేర్కొన్నారు. సభను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాణాల రాంబాబు మాట్లాడుతూ ఏప్రిల్‌లో జరిగిన మూడు రోజుల ఆర్టీసీ కార్మికుల సమ్మెలో తెలంగాణ మజ్దూర్ యూనియన్, స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రెండు సంఘాలు లేకుండా సమ్మె జరిగేదా? అనే విషయాన్ని ఆర్టీసీ కార్మికులు పరిశీలించాలన్నారు. వాట్సాప్ వీరులుగా చలామణి అవుతున్న నాయకుల పట్ల ఆర్టీసీ కార్మికవర్గం అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.

# ఘాట్ రోడ్డులో విరిగిపడ్డ కొండచరియలు

- తప్పిన పెను ప్రమాదం



**టీ మీడియా, సెప్టెంబర్ 25 , విజయవాడ :**
ఇంద్రకీలాద్రిపై ఘాట్ రోడ్డులో గురువారం రాత్రి భారీ కొండచరియలు విరిగిపడ్డాయి. రానున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని చేపట్టిన మరమ్మతుల నిమిత్తం ముందుస్తు జాగ్రత్తగా అధికారులు ఘాట్ రోడ్డును మూసివేయడంతో పెను ప్రమాదం తప్పింది. ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. గత రెండు రోజులుగా ఎడతెరిపిలేని భారీ వర్షాల కారణంగా ఈ ఘటన చోటు చేసుకుంది.ఘాట్ రోడ్డులో కొండచరియలు విరిగిపడిన ప్రాంతాన్ని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ దేవస్థాన కార్యనిర్వహణాధికారి వి.కె. శీనా నాయక్, ఇంజినీరింగ్ అధికారులతో కలిసి స్వయంగా పరిశీలించారు. కొండపై నుంచి జారిపడిన భారీ బండరాళ్లు, రాతిపెళ్లలు, మట్టిని వెంటనే పొక్లెయిన్లు, క్రేన్ల సహాయంతో తొలగించి మార్గాన్ని శుభ్రం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. వర్షపు నీటి ఊటతో మట్టి నానిపోయి ఉన్నందున ఇంకా ఎక్కడైనా కొండచరియలు జారే అవకాశాలున్నాయా? పరిశీలించాలని సాంకేతిక నిపుణులను కోరారు.

**భక్తులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు**

ప్రమాదకరంగా ఉన్న వదులైన రాళ్లను ముందుగానే గుర్తించి నియంత్రిత పద్ధతిలో తొలగించాలని సూచించారు. దెబ్బతిన్న ప్రాంతంలో రిటైనింగ్ వాల్ (రక్షణ గోడ), ఐరన్ ఫెన్సింగ్ రాక్–ఫాల్ నెట్లను మరింత పటిష్టంగా పునరుద్ధరించాలని కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో భద్రతా తనిఖీలు పూర్తిగా పూర్తయ్యే వరకు ఘాట్ రోడ్డు వైపునకు ఎవరినీ అనుమతించవద్దని, భక్తులకు అసౌకర్యం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు పర్యవేక్షించాలని ఆదేశించారు.

# ఎస్ బీ ఐ టీ లో ఘనంగా గణేష్ నిమర్జన వేడుకలు



**టీ మీడియా, సెప్టెంబర్ 25 ,ఖమ్మం:**
స్థానిక ఎస్. బీ. ఐ. టీ కళాశాలలో గణేష్ నిమర్జన వేడుకలు శుక్రవారం కళాశాల ప్రాంగణం లో ఘనంగా నిర్వహించినట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలియజేశారు. మొదట విద్యార్థులు అధ్యాపకులు, సిబ్బంది సమక్షం లో గణేష్ శోభా యాత్ర ను నిర్వహించి తదనంతరం నిమర్జన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విఘ్నాలను తొలగింగే విఘ్నేశ్వరుడును భక్తి శ్రద్ధలతో సాగనంపడం మన ఆచారమని తెలిపారు.కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డా॥ ధాత్రి మాట్లాడుతూ తొమ్మిది రోజులు పూజలందుకున్న గణనాధుడు ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నారు. గత సంవత్సరం ఖమ్మం పట్టణం ఇదే సమయంలో ఎదుర్కున్న వరద విపత్తులును గుర్తు చేసుకుంటూ ఆ గణేషుడి దీవెనలతో ఖమ్మం ప్రజలు ఈ సంవత్సరం అయినా సుఖ సంతోషాలతో ఉండాలని కళాశాల వైస్ చైర్మన్ కే.శ్రీ చైతన్య వేడుకున్నారు.శోభా యాత్ర లో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయని కళాశాల ప్రిన్సిపాల్ డా॥ జి.రాజ్ కుమార్ తెలిపారు. విద్యార్థులు అధ్యాపకులు భక్తి ప్రపత్తులతో శుభ యాత్ర లో పాల్గొన్నారని, నిమర్జన కార్యక్రమాలలో అధిక సంఖ్యలో పాల్గొని ఆ గణనాధునికి వీడుకోలు పలికారని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన లడ్డు వేలం కార్యక్రమంలో కళాశాలకు చెందిన ఈ.సి. ఈ విభాగం వారు 21,000 రూపాయలకు దక్కించుకున్నట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్, డా॥ ఏ. వి. వి.శివ ప్రసాద్, గంధం శ్రీనివాస్, వివిధ విభాగపు అధినేతలు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# పొంగిన శబరి, సీలేరు, సొకిలేరు

- ఆంధ్ర ఒరిస్సా ల మధ్య స్తంభించిన రాకపోకలు



**టీ.మీడియా,సెప్టెంబర్25,చింతూరు:**
గత మూడు రోజులుగా తుఫాను కారణంగా కురుస్తున్న వర్షాలకు శబరి, సీలేరు, సోకిలేరు నదులు పొంగి ప్రవహిస్తున్నాయి. ఛత్తీస్గడ్ రాష్ట్రంలో కురిసిన వానలకు శబరి నది పరుగులు పెడుతుంది. అలాగే ఒరిస్సాలో కురుస్తున్న వానలకు సీలేరు జలాశయం నుండి డొంకరాయికి, ఆచటి నుండి శబరి నదిలోకి మీరు విడుదల చేస్తున్నారు . చింతూరు నుండి ఒరిస్సా వెళ్లే (326) జాతీయ రహదారి చింతూరు-కుయిగురు గ్రామాల మధ్య నీటిలో మునిగిపోవడంతో ఆంధ్ర- ఒరిస్సా రాష్ట్రాలకు రాకపోకలు స్తంభించిపోయాయి. ఒరిస్సా వెళ్లాల్సిన లారీలను చట్టి గ్రామంలోనే నిలుపుదల చేశారు. అలాగే చింతూరు నుండి విఆర్ పురం వెళ్లే మార్గంలో చింతూరు ఒడ్డు కు - చింతూరుకు వరద ప్రవాహం ఎక్కువ అవ్వడంతో రాకపోకలు నిలిచిపోయాయి. చింతూరు సంతపాకలు కు చందన గృహ యజమానులు తమ సామాన్లను వాహనాల్లో పెట్టి జాతీయ రహదారిపై భద్రపరచుకున్నారు , కోళ్ల షాపుల సముదాయం వైపు, లారీ ఆఫీస్ వెనుక వైపు కు శబరి నది ప్రవాహం చేరి ఇళ్లు మునిగి పోవడం తో ఖాళీ చేసి ప్రజలు రక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లారు. చింతూరు- ముకునూరు మధ్య సోకిలేరు, జల్లి వారి గూడెం వాగు, అడవి వెంకన్నగూడెం వాగు, అన్నవరం వాగు పొంగి ప్రవహిస్తున్నాయి. వరద చుట్టుముట్టడంతో కల్లేరు, పెద్ద సీతనపల్లి, ముకునూరు, కుందులూరు, మట్టపల్లి, చింతరేవుపల్లి, అడవి వెంకన్నగూడెం, రామవరం, ఎ జి కోడేరు గ్రామపంచాయతీల లోని సుమారు 50 గ్రామాలు పైగానే జలదిగ్బంధంలో ఉన్నాయి. జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్ శుభమ్ నొక్వాల్ , తాసిల్దార్ అర్జున్ రావు లు అప్రమత్తమై ప్రజలను సురక్షిత ప్రాంతాలకు వెళ్లవలసిందిగా మైక్ లో అనౌన్స్మెంట్ చేశారు. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ఉన్నతాధికారులకు అందజేస్తున్నారు. బాలింతలను ముందుగానే ఆసుపత్రులకు తరలించారు. వర్షం కారణంగా పాఠశాలకు సెలవు ప్రకటించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా విద్యుత్ అధికారులు ఎప్పటికప్పుడు లైన్లను పర్యవేక్షిస్తున్నారు.



# పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తాం



- దేవరకద్ర ఎమ్మెల్యే

**టి మీడియా, సెప్టెంబర్ 25, ఆత్మకూర్ :**
మహబూబ్ నగర్ దేవరకద్ర నియోజకవర్గం తీలేర్ పంప్‌హౌస్‌ను దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పరిశీలించి, నీటి విడుదలకు సంబంధించి అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ.. నేడు ఉదయం ఉంద్యాల పంప్‌హౌస్ నుంచి అధికారులు రెండు మోటార్లను ఆన్ చేసి కోయిల్‌సాగర్‌కు నీటిని విడుదల చేశారని తెలిపారు.కష్టకాలంలో తెలంగాణ రైతుల సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన విజ్ఞప్తికి కర్ణాటక ప్రభుత్వం సానుకూలంగా స్పందించినందుకు ధన్యవాదాలు తెలిపారు.
పదేళ్లు అధికారంలో కెసిఆర్ రోజా ఇంట్లో చేపల పులుసు తిని రాయలసీమను రతనాల సీమ చేస్తానని ప్రకటించి పాలమూరు రంగారెడ్డి ని పూర్తి చేయలేదని గత ప్రభుత్వ తీరుపై విరుచుకుపడ్డారు.పాలమూరు ఎత్తిపోతల పథకం గతంలోనే పూర్తయి ఉంటే ఈరోజు పాలమూరు జిల్లాకు సాగునీటి విషయంలో గడ్డు పరిస్థితులు వచ్చే ఉండేది కాదని పేర్కొన్నారు.ఇటీవల వనపర్తిలో నిర్వహించిన సమీక్షలో సాగునీటి పంపిణీపై చర్చించామని, వారాబంది పద్ధతిలో ఆన్--ఆఫ్ సిస్టమ్ ద్వారా రైతులకు నీటిని అందిస్తామని తెలిపారు.పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టు తర్వాత ప్రారంభమైన కాళేశ్వరం ప్రాజెక్టు పనులను గత ప్రభుత్వం పూర్తి చేసింది కానీ పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టును మాత్రం నిర్లక్ష్యం చేసిందని దేవరకద్ర ఎమ్మెల్యే విమర్శించారు.పాలమూరు రైతుల సాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్ పనులను వేగవంతం చేసిందని తెలిపారు.పాలమూరు రైతులకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అన్యాయాన్ని సరిదిద్ది, పాలమూరు ముద్దుబిడ్డ రేవంత్ రెడ్డి నాయకత్వంలో జిల్లాను సస్యశ్యామలం చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ తెలియజేశారు.

# మద్యం వైపు యువత అడుగులు



**టీ మీడియా, సెప్టెంబర్ 26 ,పెబ్బేరు:**
వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలోని 11 వ వార్డు లోని వందన ఫుట్ వేర్ వెనకాల గల రోడ్ లో రాత్రి వేళ గోడౌన్ షాపుల ముందర గుర్తు తెలియని కొందరు యువకులు మద్యం తాగుతున్నారని అర్ధ రాత్రి వరకు వుంటున్నారని తాగిన బాటిల్లను షాపుల ముందర చిందర వందరగా పడేసి వెళ్తున్నారని షాపు యజమానులు చుట్టు పక్కన అటుగా వెళ్తున్న ప్రజలు విచారం వ్యక్తం చేశారు యువత చదువులపై దృష్టి పెట్టాలని తల్లి తండ్రులు తమ పిల్లల భవిష్యత్తుపై ఎన్నో ఆశలు పెట్టుకొన్నారని పిల్లలపై దృష్టి సారించాలని కాలనీ వాసులు అన్నారు ఇప్పటికైనా అధికారులు యువతపై దృష్టి పెట్టాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

# నీటి సద్వినియోగం కి ప్రత్యేక కార్యాచరణ



- లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక నిఘా
- జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్

**టీ మీడియా, సెప్టెంబర్ 25 ,కూసుమంచి:**
ఎగువ ప్రాంతాల నుంచి పాలేరు జలాశయానికి వస్తున్న వరద నీటిని జిల్లాలోని చెరువులకు మళ్లిస్తూ, నీటిని వృథా కాకుండా సద్వినియోగం చేసుకునేలా కార్యాచరణతో చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. శుక్రవారం పాలేరు నియోజకవర్గం లోని పలు మండలాలలో కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. కూసుమంచి మండలంలోని పాలేరు జలాశయాన్ని కలెక్టర్ సందర్శించి, రిజర్వాయర్‌లో నీటి మట్టం, కాలువల ద్వారా విడుదలవుతున్న నీటి ప్రవాహం, అలుగు వద్ద నీటి పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సంబంధిత అధికారులను, కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ అల్పపీడనం ప్రభావంతో జిల్లాలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగాన్ని పూర్తిస్థాయిలో అప్రమత్తం చేశామని తెలిపారు. వాతావరణ శాఖ హెచ్చరికలను పరిగణనలోకి తీసుకొని అధికారులు తమ తమ పరిధిలో నిరంతరం పర్యవేక్షణ చేస్తూ, ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.పాలేరు రిజర్వాయర్‌లో నీటి నిల్వలను నిర్దేశిత స్థాయిలకు అనుగుణంగా నిర్వహిస్తూ, అదనపు నీటిని చెరువులకు మళ్లించే కార్యాచరణను ఇప్పటికే రూపొందించామని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రస్తుత నీటి ప్రవాహాన్ని సమర్థవంతంగా వినియోగించుకొని చెరువుల నీటి నిల్వలను పెంచేలా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.ప్రస్తుతం ఉన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పాలేరు రిజర్వాయర్ ద్వారా చెరువులను నింపే అవకాశం ఉందని, నీటి లభ్యత, ప్రవాహం, స్థానిక పరిస్థితుల ఆధారంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చెప్పారు.జిల్లాలో తాగునీటి అవసరాలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో నీటి వనరులను నిర్వహిస్తున్నామని కలెక్టర్ వివరించారు.జిల్లాలో ప్రస్తుతానికి వర్షాల ప్రభావం పెద్దగా ఇబ్బందులు కలిగించనప్పటికీ, వాతావరణ హెచ్చరికలు పూర్తిగా ముగిసే వరకు యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వర్షాలు, వరదల పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు.రెండురోజుల నుండి కురిసిన వర్షాల వలన పత్తి, మిర్చి, వరి తదితర పంటలు సాగు చేసిన రైతులకు కొంత ఉపశమనం కలిగించాయని కలెక్టర్ పేర్కొన్నారు. అయితే వాతావరణ పరిస్థితుల్లో వస్తున్న మార్పులను దృష్టిలో ఉంచుకొని భవిష్యత్‌లో వ్యవసాయ రంగంలో పంటల వైవిధ్యీకరణపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు.వాతావరణ మార్పుల నేపథ్యంలో రాబోయే రెండు, మూడు సంవత్సరాల్లోనూ మారుతున్న వర్షపాత పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. రైతులు అందుబాటులో ఉన్న నీటి వనరులు, వర్షపాత పరిస్థితులు, నేల స్వభావం ఆధారంగా పంటల ఎంపికపై వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం కూసుమంచి మండలం ఈశ్వర మాధారం గ్రామంలలో కొనసాగుతున్న భూ రీ-సర్వే పనులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. రైతులు, భూ యజమానుల సమక్షంలో రోవర్, ట్యాబ్ తదితర ఆధునిక సాంకేతిక పరికరాలతో నిర్వహిస్తున్న డిజిటల్ సర్వే ప్రక్రియను పరిశీలించారు. కలెక్టర్ రైతులతో నేరుగా మాట్లాడి భూ రీ-సర్వే ఉద్దేశ్యం, చేపడుతున్న ప్రక్రియపై అవగాహన కల్పించారు. రైతుల సందేహాలు, అనుమానాలను అడిగి తెలుసుకుని, వాటిని నివృత్తి చేశారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ పరాస్ కుమార్, నీటిపారుదల శాఖ ఎస్‌ఈ మంగళంపూడి వెంకటేశ్వర్లు, జిల్లా సర్వేయర్ ఎడీ రాజేందర్, డీఈఈ రమేశ్ రెడ్డి, కూసుమంచి తహసీల్దార్ సైదులు, నేలకొండపల్లి తహసీల్దార్ రాంప్రసాద్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ వినేంద్రర్ రెడ్డి, రెవెన్యూ అధికారులు, గ్రామ సర్పంచ్ లు, సిబ్బంది తదితరులు, పాల్గొన్నారు.

# నెల రోజులు గా మంచినీటి లీకేజీ



**టీ మీడియా, సెప్టెంబర్ 25, పెబ్బేరు:**
వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలోని 3 వ వార్డు లోని సుభాష్ చౌక్ లో సాయి టైలర్ వసుందర రికార్డింగ్ షాపు ముందు ఇండ్ల కు నీటి సప్లయ్ చేసిన రోజూ పైపు లైన్ లీకేజీ అయ్యి దాదాపు నెల రోజులు గా వృధాగా పోతున్న నీళ్ళు నీటి కుంటలా మారి దొమల వ్యాప్తి చెందే అవకాశం ఉంది ఇప్పటికే లేనినా ప్రభావం వల్ల వర్షాలు లేక తగ్గుతున్న భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి ఇప్పటికైనా మున్సిపాలిటీ పాలక వర్గం అధికారులు స్పందించి లీకెజిని సరి చేయాలని వార్డు ప్రజలు కోరుతున్నారు.

# కూటమి ఎన్నికల సమన్వయ కమిటీ ఏర్పాటు





**⏭ చైర్మన్‌గా గడ్డం, కన్వీనర్‌గా గుర్రం**

**టీ మీడియా, సెప్టెంబర్ 25,ఖమ్మం, సెప్టెంబర్ 25:**
అక్టోబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో కూటమిగా ఏర్పడి పోటీ చేస్తున్న నేపథ్యంలో ఖమ్మం రీజియన్ ఎన్నికల సమన్వయ కమిటీని ఏర్పాటు చేశారు. ఖమ్మంలో శు క్రవారం నిర్వహించిన ఐక్య కూటమి రీజియన్ స్థాయి సమావేశంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ నేత గడ్డం లింగమూర్తిని చైర్మన్‌గా, తెలంగాణ మజ్దూర్ యూనియన్ నేత గుర్రం శ్రీనివాసరావును కన్వీనర్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గడ్డం లింగమూర్తి, గుర్రం శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో 9 మంది సభ్యులతో ఎన్నికల సమన్వయ కమిటీని ఏర్పాటు చేశారు. అలాగే ఐక్య కూటమి రీజినల్ ఎన్నికల ప్రచార కమిటీని 15 మంది సభ్యులతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.రీజియన్ స్థాయిలో ఏర్పాటు చేసిన కమిటీలకు అనుగుణంగా డిపో స్థాయిలోనూ ఎన్నికల సమన్వయ కమిటీలు, ఎన్నికల ప్రచార కమిటీలను ఏర్పాటు చేసుకుని సమన్వయంతో పనిచేయాలని సమావేశం తీర్మానించింది.ఈ సమావేశంలో తెలంగాణ ఆర్టీసీ వర్కర్ యూనియన్ నాయకులు చీధిరాల శ్రీనివాసరావు, గుర్రం ఉప్పలయ్య, మెరుగు రవీంద్రనాథ్, స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు జె. పద్మావతి, డి. సరిత, గుగ్గిల రోశయ్య తదితరులు ప్రసంగించారు.ఎస్ఎన్ చారి, పగిళ్లపల్లి నరసింహారావు, రామ్మూర్తి, యుగంధర్, ఎస్వీ, కిరణ్ బాబు, బాలకృష్ణ, కోటయ్య, ప్రతాప్, సుధాకర్, దొరబాబు, ఏవీ, శామ్యూల్, ఐవీ, గడ్డం వెంకటయ్య, వీ. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దువ్వూరులో కాల్పుల కలకలం



**పోలీసులపై ఎర్రచందనం స్మగ్లర్ దాడి**

**టీ మీడియా, సెప్టెంబర్ 25 , కడప :**
జిల్లా దువ్వూరులో ఎర్రచందనం స్మగ్లర్‌పై పోలీసులు కాల్పులు జరిపారు. తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో పోలీసులపై స్మగ్లర్ జాకీర్ దాడికి ప్రయత్నించినట్లు పోలీసులు తెలిపారు. ఈ క్రమంలో పోలీసులు కాల్పులు జరపడంతో జాకీర్ కాలికి బుల్లెట్ గాయం అయింది. వెంటనే అతడిని చికిత్స నిమిత్తం కడప రిమ్స్ ఆస్పత్రికి తరలించారు.పోలీసులపై జాకీర్ దాడి చేయడంతో ఓ కానిస్టేబుల్‌కు కూడా గాయాలైనట్లు తెలుస్తోంది. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. తనిఖీల సమయంలో జాకీర్ పోలీసులపై దాడికి ప్రయత్నించడంతో పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చేందుకు పోలీసులు కాల్పులు జరిపినట్లు ప్రాథమిక సమాచారం.జాకీర్‌పై ఎర్రచందనం స్మగ్లింగ్‌కు సంబంధించి పెద్ద సంఖ్యలో కేసులు ఉన్నట్లు పోలీసులు చెబుతున్నారు. ఇప్పటివరకు అతడిపై 93 ఎర్రచందనం స్మగ్లింగ్ కేసులు నమోదైనట్లు పోలీసులు వెల్లడించారు. అంతేకాకుండా అతడిపై పోలీసులు ఇప్పటికే ఐదుసార్లు పీడీ యాక్ట్ ప్రయోగించినట్లు అధికారులు పేర్కొన్నారు.కాల్పుల ఘటనతో దువ్వూరు ప్రాంతంలో కలకలం రేగింది. గాయపడిన జాకీర్‌కు రిమ్స్‌లో వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఘటనకు సంబంధించి పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. జాకీర్ దాడి చేసిన తీరు, పోలీసుల కాల్పులకు దారితీసిన పరిస్థితులపై మరిన్ని వివరాలు దర్యాప్తు అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది.

# సామూహిక కుంకుమార్చన



**టీ మీడియా, సెప్టెంబర్25, ఆత్మకూరు :**
వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం మూలమల్ల గ్రామంలోని శ్రీ పాండురంగ స్వామి దేవస్థానంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) హిందూ ధార్మిక పరిషత్ మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా శాఖ ఆధ్వర్యంలో నేడు సామూహిక కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.టీటీడీ ధార్మిక పరిషత్ కోఆర్డినేటర్ శ్రీ రామాచారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పల్లెగడ్డ శ్రీరాములు, రాజన్న గౌడ్ రమేష్, ధార్మిక పరిషత్ సభ్యులు, దేవస్థానం అధ్యక్షులు ఏ. నరసింహారెడ్డి, పాశం వెంకటేశ్వర్ రెడ్డి, భజన మండలి నిర్వాహకులు గేర్ల సత్యారెడ్డి, సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ పాండురంగ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని భక్తులతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం మహా మంగళహారతి, సంప్రోక్షణ, నైవేద్య కార్యక్రమాలు చేపట్టారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధర్ జోషి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు.కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. భోజన కార్యక్రమాలను పాశం వెంకటేశ్వర్ రెడ్డి, పద్మనారెడ్డి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారిని ఆలయ నిర్వాహకులు, అర్చకులు అభినందించి వేద ఆశీర్వచనాలు అందజేశారు.సామూహిక కుంకుమార్చనలో మహిళలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ పాండురంగ స్వామివారి ఆశీస్సులు పొందారు. దీంతో ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది.

# కెనరా బ్యాంక్‌లో సినీ ఫక్కీలో దోపిడీ

**⏭ రూ.33 కోట్ల బంగారం, రూ.42 లక్షల నగదు లూటీ**



**టీ మీడియా, సెప్టెంబర్ 25 , ఝార్ఖండ్ :**
ఒక్కసారిగా బ్యాంక్?లోకి ఆయుధాలతో దూసుకొచ్చారు. అక్కడ సిబ్బందిని బెదిరించి కట్టేశారు. ఆ తర్వాత స్ట్రాంగ్ రూమ్ తాళాలు తీసుకున్నారు. చివరకు కోట్ల విలువైన బంగారం, డబ్బులతో అక్కడి నుంచి పరారయ్యారు. ఝార్ఖండ్?లోని జంషెద్?పుర్? కెనరా బ్యాంక్?లో సినీ ఫక్కీలో జరిగిన ఆ భారీ దోపిడీ ఘటన ఇప్పుడు స్థానికంగా సంచలనంగా మారింది.గోల్మురి పోలీస్ స్టేషన్ పరిధిలోని మసీద్ రోడ్ కెనరా బ్యాంక్ శాఖలో సెప్టెంబర్ 24వ తేదీన జరిగిన ఆ ఘటనలో 23.80 కిలోల బంగారు ఆభరణాలు, రూ.42 లక్షల నగదు దోచుకెళ్లినట్లు ఎఫ్ఐఆర్?లో నమోదైంది. బంగారం, నగదు కలిపి లూటీకి గురైన ఆస్తి విలువ సుమారు రూ.33.62 కోట్లుగా ఉంది. ఝార్ఖండ్?లో ఇప్పటి వరకు నమోదైన బ్యాంక్ దోపిడీల్లో ఇదే భారీ ఘటనగా అధికారులు చెబుతున్నారు.

మొదట సెక్యూరిటీ సిబ్బందిపై దాడి

ఎఫ్?ఐఆర్?లో నమోదైన వివరాల ప్రకారం, శు క్రవారం ఉదయం 9.10 గంటల సమయంలో ఐదుగురు గుర్తుతెలియని వ్యక్తులు బ్యాంకులోకి ప్రవేశించారు. ముందుగా బ్యాంక్ చప్రాసీ, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుపై దాడి చేశారు. అనంతరం అక్కడ ఉన్న సిబ్బందిని ఆయుధాలతో బెదిరించి తమ ఆధీనంలోకి తీసుకున్నారు. అలారం మోగించడానికి కూడా అవకాశం లేకుండా బ్యాంక్ సిబ్బందిని అదుపులో పెట్టారు. వారి చేతులు, కాళ్లను ప్యాకింగ్ టేప్?తో కట్టేశారు. నోళ్లకు కూడా టేప్ వేయడంతో ఎవరూ బయటకు సమాచారం ఇవ్వలేని పరిస్థితి ఏర్పడింది.

స్ట్రాంగ్ రూమ్?వైపే నేరుగా!

బ్యాంక్ సిబ్బందిని అదుపులోకి తీసుకున్న దుండగుల టార్గెట్ స్పష్టమైంది. స్ట్రాంగ్ రూమ్?లో ఉన్న బంగారాన్ని దోచుకోవడమే లక్ష్యంగా అక్కడికి వెళ్లారు. బ్యాంక్ ఉద్యోగులను ఆయుధాలతో బెదిరించి స్ట్రాంగ్ రూమ్ తాళాలు తీసుకున్నట్లు ఎఫ్?ఐఆర్?లో పేర్కొన్నారు. స్ట్రాంగ్ రూమ్ తెరుచుకున్న వెంటనే అక్కడ ఉన్న గోల్డ్ లోన్ ప్యాకెట్లను బయటకు తీశారు. కస్టమర్లు గోల్డ్ లోన్ల కోసం తాకట్టు పెట్టిన ఉంగరాలు, గొలుసులు, ఎయిర్ టాప్స్ సహా వివిధ రకాల బంగారు ఆభరణాలు ఆ ప్యాకెట్లలో ఉన్నాయి. అయితే స్ట్రాంగ్ రూమ్?లో సుమారు 650 గోల్డ్ ప్యాకెట్లు ఉన్నట్లు ఎఫ్?ఐఆర్?లో ఉంది. వాటి మొత్తం బరువు 23.80 కిలోలుగా నమోదైంది. మార్కెట్ ధర ప్రకారం, బంగారం విలువ సుమారు రూ.33.20 కోట్లు. అంతేకాదు బ్యాంకులో ఉన్న సుమారు రూ.42 లక్షల నగదును కూడా దుండగులు తీసుకెళ్లారు. దీంతో మొత్తం దోపిడీ విలువ రూ.33 కోట్లకు పైగా చేరింది.

మూడు బ్యాగుల్లో సొమ్ము– ఆ తర్వాత పరార్

బంగారు ప్యాకెట్లు, నగదును సేకరించిన దుండగులు వాటిని మూడు బ్యాగుల్లో సర్దుకున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. నలుపు, ఎరుపు, ఆకుపచ్చ రంగుల్లో ఉన్న బ్యాగుల్లో సొమ్మును పెట్టుకుని బ్యాంక్ నుంచి పరారయ్యారు. ఆ ఘటనపై బ్యాంక్ మేనేజర్ అజిత్ కుమార్ ఫిర్యాదు మేరకు గోల్మురి పోలీస్ స్టేషన్?లో 103/2026 నెంబర్?తో కేసు నమోదైంది. భారతీయ న్యాయ సంహితలోని 310(2), 311 సెక్షన్లతో పాటు ఆర్మ్స్ యాక్ట్‌లోని 27వ సెక్షన్ కింద కేసు నమోదు చేశారు.

సీసీటీవీ, ఫోరెన్సిక్ ఆధారాలపై ఫోకస్

దోపిడీకి పాల్పడిన వారిని గుర్తించేందుకు పోలీసులు సీసీటీవీ ఫుటేజీని పరిశీలిస్తున్నారు. ఫింగర్ ప్రింట్లు, ఇతర ఫోరెనిక్స్ ఆధారాలు, ఎలక్ట్రానిక్ సాక్ష్యాలను సేకరిస్తున్నారు. గాయపడిన సిబ్బంది, సెక్యూరిటీ గార్డు, బ్యాంక్ అధికారులు, ఘటన సమయంలో అక్కడ ఉన్న ఇతర వ్యక్తుల నుంచి వివరాలు సేకరించనున్నారు. ఎఫ్?ఐఆర్?లో ప్రస్తుతం ఐదుగురు గుర్తు తెలియని వ్యక్తుల ప్రస్తావన మాత్రమే ఉంది. వారు ఎవరు? ఎక్కడి నుంచి వచ్చారు? దోపిడీ తర్వాత ఎలా పరారయ్యారు? లూటీ చేసిన బంగారం, డబ్బులు ఎక్కడికి తరలించారు? అనే విషయాలు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.

# వందల ఎకరాల్లో నీటమునిగిన పంటలు

**⏭ ఉత్తరాంధ్రలో వరద నష్టం**



**టీ మీడియా, సెప్టెంబర్ 25 , విజయవాడ :**
తీవ్ర వాయుగుండం ప్రభావంతో 3–4 రోజులపాటు కురిసిన వర్షాలు ఉత్తరాంధ్ర కరవు తీర్చినా తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. ప్రధానంగా చాలా చోట్ల రోడ్లు, వంతెనలు, కల్వర్టులు కొట్టుకుపోయాయి. గాలి వానలు వందల ఎకరాల్లో పంటలను దెబ్బతీశాయి. ఏజెన్సీల్లో జలాశయాలు నిండుకుండల్లా మారగా గెడ్డలు ఇంకా పొంగిపొర్లుతూనే ఉన్నాయి.

నిలిచిన రాకపోకలు

అల్లూరి సీతారామరాజు జిల్లాలో కురిసిన వర్షాలకు చాలా చోట్ల వంతెనలు, కల్వర్టులు కొట్టుకుపోయాయి. పాడేరు నుంచి జి.మాడుగుల మీదుగా చింతపల్లి వెళ్లే మార్గం కుంగి రాకపోకలు నిలిచాయి. వాగుల ఉద్ధృతికి జీ.కే వీధి, పాడేరు, ముంచంగిపుట్టు జి.మాడుగుల, పెదబయలు మండలాల్లో కొన్ని గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. ఏజెన్సీ ప్రజలు నిత్యావసరాల కోసం ప్రమాదకర ప్రయాణాలు చేసి. వాగులు దాటుతున్నారు. ముంచంగిపుట్టు మండలం కర్లపొదురు వాగు దాటుతూ ఓ వ్యక్తి కొట్టుకుపోతూ చివరకు కర్ర సాయంతో ఒడ్డుకు చేరుకున్నాడు. ఏజెన్సీలోని చాలా గ్రామాల్లో పంటలు నీటమునిగాయి. పోలవరం జిల్లా రంపచోడవరం ఏజెన్సీలో కొండ వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి.

నిండుకుండలా జలాశయాలు

పందిరిమామిడి, రంప గ్రామాలకు వెళ్లే దారిలో వంతెనలపై నుంచి వరద ప్రవహిస్తుండటంతో రాకపోకలు నిలిచాయి. చింతపల్లి మండలం కుడుముసార పంచాయతీ బోడజువి ప్రాథమిక పాఠశాల గోడ కూలింది. సెలవు కావడం వల్ల ప్రమాదం తప్పింది. భూపతిపాలెం, ముసురుమిల్లి, మద్దిగడ్డ, సూరంపాలెం జలాశయాలు నిండుకుండలా మారాయి. రంపచోడవరం నుంచి మారేడుమిల్లి వెళ్లే ప్రధాన రహదారిలో భూపతిపాలెం జలాశయం వద్ద కొండ చరియలు విరిగిపడ్డాయి. ఆంధ్ర–ఒడిశా ఉమ్మడి నిర్వహణలోని డుడుమ జలాశయం రెండు గేట్లు ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. జోలాపుట్ ప్రధాన జలాశయం నిండుకుండలా మారింది.

నేలకొరిగిన అరటి తోట

విజయనగరం జిల్లా అరసాడ వద్ద రాజాం–వంగర మండలాలకు వెళ్లే ప్రధాన రహదారి వరద ప్రవాహానికి కొట్టుకుపోయింది. 50 గ్రామాలకు రాకపోకలు నిలిచి అవస్థలు పడుతున్నారు. బొబ్బిలి నియోజకవర్గంలో వరి, మొక్కజొన్న, చెరుకు పంటలు నీటమునిగాయి. వేగావతి నది ఉద్ధృతికి పలుచోట్ల రాకపోకలు నిలిచాయి. బొబ్బిలి గిరిజన బాలికల సంక్షేమ హాస్టల్‌కు వెళ్లే దారి కోతకు గురై విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. తెర్లాం మండలంలో ముంపునకు గురైన పంటల్ని ఎమ్మెల్యే బేబి నాయన, చీపురుపల్లి నియోజకవర్గంలో నేలకొరిగిన అరటి తోటను ఎమ్మెల్యే కిమిడి కళావెంకట్రావు పరిశీలించారు. విజయనగరం జిల్లాలోని తోటపల్లి, మడ్డువలస జలాశయాల నుంచి నీటిని విడుదల చేయడంతో నాగావళి ఉగ్రరూపం దాల్చి నదీ పరివాహ గ్రామాల్ని చుట్టుముట్టింది. గంట్యాడ మండలం చంద్రంపేట–వసంత గ్రామాల మధ్య రహదారిపై ఉన్న బ్రిడ్జిపై నుంచి వరద ప్రవహిస్తోంది.

# ఐక్యత చాటిన తెలంగాణ

## ⏭ డీజీపీ సి.వి. ఆనంద్

**టీ మీడియా, సెప్టెంబర్ 25 , హైదరాబాద్:** రాష్ట్రవ్యాప్తంగా గణేష్ నిమజ్జనాలు ప్రశాంతంగా సాగుతున్నాయని డీజీపీ సి.వి. ఆనంద్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం డిజిపి కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో తెలంగాణ ప్రజానీకం ఐక్యత చాటిందని ఆయన పేర్కొన్నారు. అనంతరం నిమజ్జన ఏర్పాట్లు, పోలీసు బందోబస్తు, ఇప్పటివరకు జరిగిన నిమజ్జనాల వివరాలను ఆయన వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా గణేష్ పోర్టల్‌లో 1.24 లక్షల విగ్రహాలు నమోదయ్యాయని, గతేడాది 1.15 లక్షల ఉండగా.. ఈసారి సంఖ్య పెరిగిందని డీజీపీ తెలిపారు.గణేశ్ నిమజ్జనోత్సవాలపై డీజీవీ సీవీ ఆనంద్ కీలక విషయాలు పంచుకున్నారు. ప్రజా ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాల వివరాలను పోర్టల్‌లో నమోదు చేసినట్లు డీజీపీ తెలిపారు. అపార్ట్‌మెంట్లు, ఇళ్లు, వ్యక్తిగత ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన విగ్రహాలను కలిపితే రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 3.5 నుంచి 4 లక్షల వరకు ఉండే అవకాశం ఉందని ఆయన అన్నారు. శుక్రవారం ఉదయం వరకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 88 వేల విగ్రహాల నిమజ్జనం పూర్తయిందని డీజీపీ తెలిపారు. శనివారం ఉదయానికి మిగతా విగ్రహాలు గంగమ్మ ఒడికి చేరే అవకాశం ఉందని ఆయన చెప్పారు.



**మతపరమైన అంశాలను గౌరవిస్తూ..**

శుక్రవారం కావడంతో మతపరమైన అంశాలను గౌరవిస్తూ నగరంలో శోభాయాత్రలు మధ్యాహ్నం కొంత ఆలస్యంగా ప్రారంభమయ్యాయని డీజీపీ వివరించారు. దీంతో నిమజ్జనాలు కొంత ఆలస్యంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ సంఖ్యలో విగ్రహాలు నిమజ్జనానికి తరలివస్తున్నందున సమయం పడుతోందని డీజీపీ వెల్లడించారు. హైదరాబాద్‌లో నిమజ్జనాల కోసం గత పది రోజులుగా సుమారు 25 వేల మంది పైగా పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.
హైదరాబాద్ ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, హైదరాబాద్ సీపీ, జీహెచ్ఎంసీ కమిషనర్, కలెక్టర్ తదితరులతో ఏరియల్ సర్వే ద్వారా కూడా పరిస్థితిని పరిశీలించినట్లు డీజీపీ తెలిపారు. రాజేంద్రనగర్, శంషాబాద్ ప్రాంతాల పరిధి విస్తరించడంతో నిమజ్జన విగ్రహాల తరలింపునకు మరికొంత సమయం పట్టే అవకాశం ఉందని అన్నారు. ట్రాఫిక్ రద్దీని తగ్గిస్తూ నిమజ్జన ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించినట్లు డీజీపీ చెప్పారు.

**అదనపు బలగాలు**

వినాయక నిమజ్జనాలను పునస్కరించుకొని శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా టీజీఎస్‌పీ, ఆర్ఏఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్, ఆక్టోపస్ బలగాలను మోహరించినట్లు డీజీపీ తెలిపారు. డీజీపి రిజర్వ్ నుంచి ఐదు కంపెనీలను కూడా అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. ప్రధాన నిమజ్జన ప్రాంతాల్లో భారీగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి, కమాండ్ కంట్రోల్ కేంద్రాల ద్వారా పరిస్థితిని పర్యవేక్షిస్తున్నట్లు వివరించారు. క్రేన్లు, ఇతర అత్యవసర సేవలను కూడా అందుబాటులో ఉంచినట్లు ఆయన తెలిపారు.

**13 మంది మృతి.. 26 మందికి గాయాలు**

గణేష్ ఉత్సవాల సందర్భంగా గత పది రోజుల్లో 13 మంది మృతి చెందడం బాధాకరమని డీజీపీ ఆవేదన వ్యక్తం చేశారు. నిమజ్జన విధులకు హైదరాబాద్ వచ్చిన కొత్తగూడెం ఎస్సై వెంకన్న మృతి బాధాకరమని ఆనంద్ అన్నారు. సైబరాబాద్ పరిధిలోని పటాన్‌చెరులో ఆరుగురు మృతి చెందడం దురదృష్టకరమని డీజీపీ పేర్కొన్నారు. ఖైరతాబాద్‌లో శుక్రవారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో ఒకరు మృతి చెందగా, నిర్మల్‌లో గుండెపోటుతో ఒకరు మృతి చెందినట్లు తెలిపారు. డీజే శబ్దాల కారణంగా కూడా కొందరు మృతి చెందినట్లు డీజీపీ పేర్కొన్నారు. మొత్తం 26 మంది ప్రమాదాల్లో గాయపడగా, మల్కాజిగిరిలో 17 మంది గాయపడినట్లు డీజీపీ తెలిపారు. ప్రజలు శబ్ద కాలుష్యాన్ని తగ్గించి, నిబంధనలు పాటించాలని సూచించారు.

**శనివారం ఉదయానికల్లా**

హైదరాబాద్‌లో మిగిలిన విగ్రహాల నిమజ్జన ప్రక్రియను ఆలస్యం చేయకుండా పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని డీజీపీ తెలిపారు. శనివారం ఉదయం 10.30 గంటలలోపు నిమజ్జన ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. హైదరాబాద్‌తోపాటు అన్ని జిల్లాల్లోనూ నిమజ్జనాలు దాదాపు పూర్తయ్యాయని, నల్గొండ, నిర్మల్ తదితర ప్రాంతాల్లో కొంత సమయం పట్టే అవకాశం ఉందని అన్నారు. గణేష్ ఉత్సవాల నిర్వహణను పోలీసులు ఆరు దశలుగా విభజించుకున్నారని డీజీపీ తెలిపారు. అందులో చివరి దశగా ప్రతి ఒక్కరూ నిమజ్జనం పూర్తిచేసుకుని సురక్షితంగా ఇంటికి చేరేవరకు పోలీసుల విధులు కొనసాగుతాయని స్పష్టం చేశారు. తెలంగాణ సమైక్యతకు, సోదరభావానికి నిదర్శనం.తెలంగాణ అంటే అన్ని మతాల ప్రజలు సమైక్యంగా, సోదరభావంతో జీవించే ప్రాంతమని డీజీపీ అన్నారు. గణేష్ నిమజ్జనాలు ప్రశాంతంగా జరగడం ప్రజల ఐక్యతకు నిదర్శనమన్నారు. భైంసాలో ముస్లిం సోదరులు 'హిందూ--ముస్లిం భాయ్‌భాయ్' అంటూ గణేష్ ఉత్సవాల్లో పాల్గొనడం దీనికి నిదర్శనంగా అభివర్ణించారు. నిమజ్జనానికి వచ్చే విగ్రహాలను ఆలస్యం చేయకుండా, పోలీసుల సూచనలకు అనుగుణంగా త్వరగా తరలించాలని డీజీపీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ట్రాఫిక్ రద్దీని తగ్గించడంతోపాటు ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఇంటికి చేరేలా పోలీసులకు సహకరించాలని కోరారు.

# పోలీస్ స్టేషన్‌లోనే కొట్టుకున్న మహిళలు





## ● వివాహేతర సంబంధం కారణంగా గొడవ

**టీ మీడియా, సెప్టెంబర్ 25 , భద్రాద్రి కొత్తగూడెం :** జిల్లాలో దారుణ ఘటన వెలుగుచూసింది. వివాహేతర సంబంధం వ్యవహారం ముదరడంతో కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు వర్గాలు తీవ్ర ఘర్షణకు దిగాయి. మొదట మాటల యుద్ధంతో ప్రారంభమైన ఈ వివాదం.. కాస్తా పరస్పర దాడులకు దారితీసింది. ఇరువర్గాలు ఒకరిపై ఒకరు దాడులు చేసుకుంటూ ఏకంగా పోలీస్ స్టేషన్ ప్రాంగణంలోకి దూసుకెళ్లారు. అక్కడితో ఆగకుండా స్టేషన్ లోపలే విచక్షణారహితంగా కొట్టుకున్నారు.ఈ ఘర్షణలో మహిళలు సైతం ఒకరి జుట్లు ఒకరు పట్టుకుని తీవ్రంగా కొట్లాటకు దిగారు. ఆ సమయంలో త్రీ టౌన్ పోలీసులు వినాయక నిమజ్జనం బందోబస్తు విధుల్లో ఉండటంతో స్టేషన్‌లో సిబ్బంది తక్కువగా ఉన్నారు. ఇదే అదునుగా భావించిన పదుల సంఖ్యలోని వ్యక్తులు స్టేషన్ లోపలే రెచ్చిపోవడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు వారిని వారించే ప్రయత్నం చేసినప్పటికీ వారు ఏమాత్రం వెనక్కి తగ్గలేదు.పరిస్థితి చేయి దాటుతుండటంతో అప్రమత్తమైన నైట్ డ్యూటీ కానిస్టేబుళ్లు.. ఒక దశలో స్టేషన్ తలుపులు బలవంతంగా మూసివేసి, వారిని బయటకు పంపాల్సి వచ్చింది. అనంతరం ఇరువర్గాలను చెదరగొట్టిన పోలీసులు, ఘర్షణకు పాల్పడిన కొందరిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. రక్షణ కల్పించాల్సిన పోలీస్ స్టేషన్‌లోనే ఇలా కొట్లాటకు దిగడంతో ఇది పోలీస్ స్టేషనా.. లేక రహదారా? అని స్థానికులు అవాక్కయ్యారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# ఆసుపత్రులను తనిఖీ చేసిన డీఎంహెచ్ఓ



**టీ మీడియా, సెప్టెంబర్ 25 , ఖమ్మం:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి. రామారావు ఖమ్మంలోని శ్రీమంతా హాస్పిటల్, సాయి మారుతి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లను సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రుల్లో అందుతున్న వైద్యసేవలు, వైద్యులు,సిబ్బందిహాజరు,రోగులకుఅందుతున్నచికిత్స,ఆసుపత్రినిర్వహణ,రిజిస్టర్లు,సంబంధితరికార్డులనుపరిశీలించారు.ఆసుపత్రుల్లోని వివిధ విభాగాలు, వార్డులు, ప్రయోగశాల, ఫార్మసీ తదితర విభాగాలను పరిశీలించి, సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిబంధనల ప్రకారం అవసరమైన అనుమతులు, రికార్డులు, వైద్యులు, పారామెడికల్ సిబ్బంది అర్హత ధ్రువపత్రాలు, రిజిస్ట్రేషన్ వివరాలు అందుబాటులో ఉంచాలని సూచించారు.రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు ఆసుపత్రి పరిసరాల్లో పరిశుభ్రత, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ, రోగుల భద్రత, ప్రజారోగ్య ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని డీఎంహెచ్ఓ సూచించారు. వైద్య సేవల్లో నాణ్యత, పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. నిబంధనల ఉల్లంఘనలు గుర్తిస్తే సంబంధిత చట్టాలు, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఈ తనిఖీల్లో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బిందు శ్రీ, డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ మోతియా, డాక్టర్ ఐ. మూర్తి, జూనియర్ అసిస్టెంట్ రాజేందర్, డీఈఓ రాజేష్ తదితర వైద్య, సిబ్బంది పాల్గొన్నారు.

# సామాజిక సంస్కరణలపై దృష్టి పెట్టండి






## ● కార్యకర్తలకు మోదీ పిలుపు

**టీమీడియా, న్యూఢిల్లీ :** ఓటు బ్యాంకు రాజకీయాలకు బదులుగా సామాజిక సంస్కరణలు, సానుకూల మార్పులపై దృష్టి సారించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బీజేపీ కార్యకర్తలకు శుక్రవారం పిలుపునిచ్చారు. వారణాసి నుంచి వాద్?నగర్? వరకు సాగుతున్న సేవా యాత్ర (మోటార్ సైకిల్ ర్యాలీ)లో పాల్గొంటున్నవారితో వర్చువల్?గా మాట్లాడారు. గత 12 ఏళ్లలో దేశంలోని నగరాలు, గ్రామాల మధ్య అంతరం గణనీయంగా తగ్గిందని, గ్రామాల్లో మౌలిక సదుపాయాలు ఎంతో మెరుగుపడ్డాయని మోదీ పేర్కొన్నారు. దేశంలో మహిళల్లో స్వయం సమృద్ధి కూడా పెరిగిందని ఆయన అన్నారు.
"మహాత్మా గాంధీ జీవితాన్ని పరిశీలిస్తే, బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడటం, స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించడంతో పాటు, ఆయన ఒక గొప్ప సామాజిక సంస్కర్తగా కూడా నిలిచారని మనకు అర్థమవుతుంది. సమాజంలో ఉన్న దురాచారాలకు వ్యతిరేకంగా ఆయన ఎల్లప్పుడూ కృషి చేశారు. కాబట్టి రాజకీయ కార్యకర్తలుగా మనం కూడా ఓటు బ్యాంకుల గురించి ఆలోచించకుండా, సామాజిక సంస్కరణ, సానుకూల మార్పు దిశగా కృషిని కొనసాగించాలి. సమాజానికి సేవ చేసేవారు గౌరవం పొందడానికి అర్హులు" అని మోదీ అన్నారు.

**'అందుకే పాదాలు కడిగి ఆశీస్సులు'**

అదే సమయంలో ప్రయాగ్‌రాజ్‌లో పారిశుధ్య పనులు చేపట్టిన వారిని ప్రధాన మంత్రి మోదీ ప్రశంసించారు. వారి కృషి వల్ల కుంభమేళా పరిశుభ్రత విషయంలో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని, తద్వారా దేశ గౌరవం పెరిగిందని ఆయన పేర్కొన్నారు. అందుకే భారత్ గౌరవాన్ని ఇంతగా పెంచిన వారి పాదాలను కడిగి, వారి ఆశీస్సులు పొందాలని తాను భావించినట్లు చెప్పారు. తన వ్యక్తిగత జీవితంలో 'సేవా యాత్ర' చాలా ముఖ్యమైన పాత్ర పోషించిందని, దేశంలో తాను సందర్శించని జిల్లాలు దాదాపు లేవని మోదీ చెప్పారు. చాలా జిల్లాల్లో రాత్రిపూట బస చేసే అవకాశం తనకు లభించిందని చెప్పారు. ప్రతి ప్రయాణం, అందులో పొందిన ప్రతి అనుభవం నేటికీ తనకు గురువులా మార్గనిర్దేశం చేస్తూనే ఉన్నాయని మోదీ తెలిపారు. ఆ ప్రయాణాలు తనకు ఎంతో నేర్పించాయని అన్నారు.
మోదీ 76వ పుట్టినరోజున అంటే సెప్టెంబర్ 17న వాద్‌నగర్, వారణాసిలో మొత్తం రెండు బైక్ ర్యాలీలు ప్రారంభమయ్యాయి. అవి అక్టోబర్ 7న ముగుస్తాయి. ప్రధాన మంత్రి మోదీ 25 ఏళ్ల ప్రజా సేవను పురస్కరించుకుని వాద్‌నగర్ నుంచి వారణాసికి, వారణాసి నుంచి వాద్‌నగర్‌కు ఆ బైక్ ర్యాలీలు జరుగుతాయి. గుజరాత్‌లోని వాద్‌నగర్ మోదీ జన్మస్థలం కాగా, ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి 2014 నుంచి ఆయన ఎంపీగా ఎన్నికవుతున్నారు. సేవా భావాన్ని నేరుగా క్షేత్రస్థాయికి తీసుకెళ్లేందుకు ఆ రెండు ర్యాలీలు వివిధ పట్టణాలు, జిల్లాలు, గ్రామాల గుండా సాగుతున్నాయి. తన జీవితాన్ని తీర్చిదిద్దిన విలువలను వాద్‌నగర్ తనకు అందించిందని, ఆ విలువలకు కాశీ (వారణాసి) సేవా భావనతో కూడిన అనేక కోణాలను జోడించిందని మోదీ పేర్కొన్నారు.
"యువ మిత్రులైన మీరందరూ కూడా సేవా భావనతో కూడిన అనేక కోణాలతో ఆ ప్రయాణాన్ని మరింత అర్థవంతం చేస్తుండటం నాకు సంతోషాన్నిస్తోంది. ఆ రెండు బైక్ ర్యాలీలు ప్రజా భాగస్వామ్యానికి సంబంధించిన అనేక అంశాలను అంటే 'సేవ', 'సంపర్క్' (అనుసంధానం), యువత భాగస్వామ్యం, సామాజిక సంక్షేమం, సాంస్కృతిక అనుసంధానం, సామాజిక చైతన్యం వంటి వాటిని ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి తీసుకువెళుతున్నాయి" అని మోదీ తెలిపారు.
సంఘ్ పరివార్ సిద్ధాంతకర్త దీన్‌దయాళ్ ఉపాధ్యాయకు నివాళులు అర్పిస్తూ, సమాజం పట్ల బాధ్యతలను నెరవేర్చడానికి ఉపాధ్యాయ ఏడు సూత్రాలను వివరించారని, ఆ సూత్రాలు ప్రతి బీజేపీ కార్యకర్తలోనూ కొత్త ఉత్సాహాన్ని నింపుతాయని ప్రధాన మంత్రి అన్నారు.